'కులగణన' రీసర్వే చేయాల్సిందే

- బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్
- కేటీఆర్ సేన అధ్యక్షుడు మనోహర్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామి


మాట్లాడుతున్న కేటీఆర్ సేన అధ్యక్షుడు మనోహర్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 : కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తున్నదని కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన సర్వేలో బీసీల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సర్వే పేరుతో బీసీలను నిట్టనిలువునా మోసం చేసిందని విమర్శించారు. రాబోవు రోజుల్లో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల సంఖ్యను పెంచడంతో పాటు అదే సమయంలో బీసీల సంఖ్యను తగ్గించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరూ ఈ మోసాన్ని గమనించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన సర్వేలో 51శాతం బీసీ జనాభా, 10 శాతం మైనార్టీ జనాభా చూపించారన్నారు. కాగా, ఇప్పుడు 10 శాతం మైనార్టీలను బీసీల్లో కలిపారన్నారు. బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాల్సినవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలోని కొత్త కుటుంబాలను సైతం ఈ సర్వేలో చూపించలేదన్నారు. బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేతో బీసీలను చంపినంత పనిచేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఒక్క రోజులోనే చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొని తమ వివరాలు అందించారన్నారు. పదేండ్ల తర్వాత బీసీ కుల గణన పేరుతో జరిగిన సర్వే యాభై రోజుల పాటు చేశారన్నారు. దీనిలో బీసీల సంఖ్యను ఎందుకు తగ్గించి చూపించారో చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో 14 లక్షల మందికిపైగా కల్యాణలక్ష్మి పథకం అందించారని, ఆ కుటుంబాలను సర్వేలో తీసుకోలేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి చేసిన సర్వే పూర్తిగా అబద్ధమన్నారు. అధికారులు ఇచ్చిన జాబితాను ప్రభుత్వం మార్చిందన్నారు. కేటీఆర్ డిమాండ్ మేరకు కుల గణన సర్వేను మరోసారి చేపట్టాలన్నారు. రీ సర్వే చేయకపోతే ఉద్యమాల గడ్డ అయిన సిరిసిల్ల నుంచి మరోసారి ఉద్యమిస్తామని హెచ్చరించారు. యాదగిరి, జహంగీర్, అవురం శరత్, దిలీప్, సన్ని, శ్రీనివాస్, రాజు, తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- బీఆర్ఎస్ నాయకులతో సమావేశం

బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

వేములవాడ, (బోయినపల్లి) 12 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించాలని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సూచించారు. బుధవారం గంగాధర మండలం బూరుగుపల్లిలో బోయినపల్లి మండల బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న సందర్భంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అవకాశం రాలేదని ఎవ్వరూ బాధపడోద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌ల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా బాధపడే రోజు వచ్చిందన్నారు. కాబట్టి మనం ఉద్యమంగా పోరాడాలి, కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లోకి ఎండగట్టాలన్నారు. రైతు భరోసా, పింఛన్, జాబ్ క్యాలెంటర్, రుణమాఫీ తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ఏడాది పాలనపై విఫలమైన విధానాన్ని వివరించాలన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభం

వేములవాడ, (బోయినపల్లి) ఫిబ్రవరి 12 : మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వేను మండల వ్యవసాయధికారి ప్రనిత, ఏఈవోలు శ్రీదేవి, రవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని నర్సింగాపూర్, విసాసాగర్, స్తంభంపల్లి గ్రామాలు డిజిటల్ క్రాప్ సర్వేకు ఎంపికయ్యాయన్నారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గితెగులు సోకుటకు అనుకూలంగా ఉన్నందున, తెగులు గమనించి ట్రైసైక్లోజోల్‌ను లీటర్ నీటిలో 2.5 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : KARIMNAGAR
O. S. NO. 598 OF 2022
Between:
Panuganti Kotaiah ...Plaintiff
And
Panuganti Madaiah and others ...Defendant
To,
D4) Panuganti Kavitha, D/o. late Ashaiah, aged 38 years, occupation: Agriculture, R/o. Deshaipalli, V/o. Boinpalli Mandal of Rajanna Siricilla district of Telangana state.
Please take notice that the above named plaintiff filed the suit for partition and separate possession of suit Schedule Property against you and 5 others. Several time Notices were issued to you but you avoided to receive the notices. Please take this notice that the case is posted to 27-03-2025 for your appearance before the court at 10-30 a.m.
Therefore you are hereby required to appear before the said court by person or through a pleader on 27-03-2025 at 10-30 a.m., failing which the matter will be decided Ex-parte.
// BY ORDER OF THE COURT //
Sd/- Bojja Mahender, Advocate
Vemulawada. Cell: 94930 49993, 81792 19862.

సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ

మాట్లాడుతున్న డీఆర్డీవో శేషాద్రి

కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెర్ప్ సీఈవో హైదరాబాద్ నుంచి వచ్చిన సూచనల మేరకు జిల్లాలోని ఏపీఎం, సీసీలకు ఎస్‌హెచ్‌జీ 2వ మీటింగ్‌పై డీఆర్డీవో శేషాద్రి శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యం, పౌష్టికాహారం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. డీఆర్డీవో శేషాద్రి మాట్లాడుతూ, మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి వెయ్యి రోజుల ప్రణాళిక, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం, పెరటి తోటల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం మొదలగు వాటిపై పలు సూచనలు చేశారు. రెండో రోజు శిక్షణలో భాగంగా శేషాద్రి, ఏడీఆర్డీవో గొట్టె శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, డీపీఎంలు, ఏపీఎం పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

రికార్డులు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

చందుర్తి, ఫిబ్రవరి 12 : మండలంలోని మల్యాల, లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థుల అంతర్గత ఇంటర్నల్ మూల్యాంకనాన్ని బుధవారం ఉపాధ్యాయ బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల రికార్డులు, నోట్‌బుక్స్‌ను పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు. పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు విద్యార్థులు అనుసరించాల్సిన మెలకువలను సూచించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు జితేందర్ రావు, శరత్ చందర్, ఉమారాణి, సభ్యులు మెట్ట మహేశ్, ఈగ శ్రీనివాస్, ఉపాధ్యాయులున్నారు.

వన్య ప్రాణులను వేటాడొద్దు

సిరిసిల్ల ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీహరి

దుప్పి మాంసంను విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఫారెస్టు అధికారులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 12 : వన్య ప్రాణులను వేటాడి చంపితే ఉపేక్షించేది లేదని, సంరక్షణ చట్టం ప్రకారం.. వారిపై చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీహరి హెచ్చరించారు. మండలంలోని ముస్తాఫానగర్ శివారులో దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకుని బుధవారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించామని ఎఫ్ఆర్‌వో వివరాలు వెల్లడించారు. ముస్తాఫానగర్ అడ్డగుట్ట ప్రాంతంలో కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంట కొమురయ్య దుప్పిని వేటాడి హతమార్చాడన్నారు. వేటాడి చంపిన దుప్పిని ముక్కలుగా చేసి, విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు.. తమ అధికారులు కొమురయ్యను పట్టుకుని అతడి నుంచి 30 కేజీల దుప్పి మాంసంను స్వాధీనం చేసుకున్నారని వారు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్‌వో శ్రీహరి వివరాలు వెల్లడించారు. ఎవరైనా వన్య ప్రాణులను వేటాడితే సంరక్షణ చట్టం ప్రకారం శిక్షిస్తామన్నారు.

వైద్య సేవలపై డీఎంఎచ్‌వో సమీక్ష

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 : బొప్పాపూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో జాతీయ వైద్య కార్యక్రమాలపై జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. బుధవారం జాతీయ అసంక్రమిత వ్యాధిగ్రస్తుల జాబితా, వారి ఆరోగ్య స్థితి అందిస్తున్న సేవలపై ఆరాతీసి అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే అబాకార్డుల నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఫర్మామెన్స్ తక్కువ చూపుతున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. డీడీవో వేణుగోపాల్‌రెడ్డి, వైద్యాధికారి సరియా అంజుమ్, సిబ్బంది రజని ఉన్నారు.

రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 : గొల్లపల్లి శివారులోని అంబేద్కర్ కాలనీ వద్ద బుధవారం అంబేద్కర్ చైతన్య యూత్ సహకారంతో రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేశారు. కొంత కాలంగా రాచర్ల జూనియర్ కళాశాల, అంబేద్కర్ కాలనీకి గొల్లపల్లి బస్టాండ్‌కు సుమారు అర కిలోమీటర్ దూరం ఉండగా పొరుగు ఊర్లనుంచి కాలనీకి వచ్చే బంధువులకు, రాచర్ల కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థులు కాలినడకన అపసోపాలు పడేవారు. దీంతో చైతన్య యూత్ సభ్యులు కరీంనగర్, కామారెడ్డి, సిరిసిల్ల డిపో మేనేజర్లను రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సులు నిలిపేందుకు సహకరించాలని కోరగా, మూడు డిపోల మేనేజర్ ఒప్పుకున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. సదరు రిక్వెస్ట్ స్టాప్‌ను బుధవారం ప్రారంభించారు.

ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

మాస్టర్ ట్రైనర్లతో ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు శిక్షణ

మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్లు

కలెక్టరేట్, ఫిబ్రవరి 12: ఆర్‌వోలు, ఏఆర్‌వోలు ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఎన్నికల నయమావాళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణలో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మాస్టర్ ట్రైన ర్లు, ఆర్‌వోలు, సహాయ ఆర్‌వోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

61 నుంచి జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 : మండలంలోని గాలిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 16 నుంచి సబ్ జూనియర్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముస్కు మల్లారెడ్డి, సింగారపు తిరుపతి, మండల కార్యదర్శి మామిడి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తేదీ 1-4-2009 తర్వాత జన్మించి ఉండాలని పేర్కొన్నారు. 55 కిలోల బరువు దాట కుండా ఉండాలని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు తమ వెంట ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 8.30 నిమిషాలకు క్రీడా మైదానంలో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. వివరాలకు సాన బాబు 9440350422, శ్రీనివాస్ 9966374646 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న మహిళ రిమాండ్

ఇల్లంతకుంట రూరల్, ఫిబ్రవరి 12 : మండలంలోని రహీంఖాన్‌పేటలో ప్రజల నుంచి రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తుండగా, కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన గంట సమ్మవ్వను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఆమె భర్త కొమురయ్యతో కలిసి సమ్మవ్వ బియ్యం కొనుగోలు చేస్తుందని, పోలీసులను చూసి కొమురయ్య తప్పించుకోగా, సమ్మవ్వను అరెస్టు చేసి, ఆమె వద్ద రూ. 1.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తే కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

సీసీరోడ్డు వివాదంపై డీఎల్పీవో విచారణ

విచారణ జరుపుతున్న డీఎల్పీవో నరేశ్

ఇల్లంతకుంట రూరల్, ఫిబ్రవరి 12: మండలంలోని సోమారంపేట గ్రామంలో కొంత కాలంగా ఇరువురి మధ్య సీసీ రోడ్డు వివాదం నడుస్తుండగా బుధవారం సిరిసిల్ల డీఎల్పీవో నరేశ్ గ్రామ పంచాయతీలో విచారణ చేశారు. సోమారంపేట గ్రామానికి చెందిన గైని శ్రీనివాస్, మూడపల్లి శ్రీనివాస్ మధ్య ఐదారేళ్లుగా ఈ వివాదం నడుస్తున్నది. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని డీఎల్పీవో సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో సంధ్య, కార్యదర్శి ప్రియాంక ఉన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

వీర్నపల్లి, ఫిబ్రవరి12 : ఇటీవల కూలీపనికి వెళ్లి మండలంలోని రంగంపేటకు చెందిన గడ్డం శ్రీనివాస్ (38) గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము బుధవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం వితరణ చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నందగిరి లింగం, సంఘ సభ్యులు బుగ్గయ్య, దేవరాజు ఉన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలం

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ గణేశ్

ముస్తాబాద్, ఫిబ్రవరి 12: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, నేటి రోజుల్లో ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఎస్సై గణేశ్ సూచించారు. మండలంలోని గూడెంలో గీత కార్మికులు గ్రామ శివారులో నిర్మించిన రేణుకామాత ఆలయంలో గ్రామానికి చెందిన కోల పర్శరాములు గౌడ్, లింగంపల్లి దేవయ్య రూ. 22 వేలతో ఆలయంలో 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కాగా, బుధవారం ఎస్ఐ గణేశ్ గీత కార్మికుల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య, గౌడ సంఘం నాయకులు ఎల్లయ్య, దేవయ్య, లక్ష్మీపతి, యాదగిరి, శ్రీనివాస్, పర్శరాములు, రాజు, అక్షయ్ గౌడ్, ప్రసాద్, అజయ్, రాజు, శశి, సిద్దు, బాలకృష్ణ, గౌడ సంఘ నాయకులు ఉన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 12 : నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేస్తూ విక్రయిస్తూ, సేవిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ కృష్ణ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణ శివారులోని పెద్దూర్ మెడికల్ కళాశాల నిర్మాణ పనుల్లో ఒడిస్సాకు చెందిన దేబ్రాల్ దాలి, మాలె మాలిక్ కూలీ పనులు చేస్తున్నారు. కాగా, వారు నివాసముంటున్న స్థలంలోనే గంజాయి మొక్కలు పెంచుతున్నారు. అక్కడే వారితో పని చేస్తున్న ప్రణవ్ సింగ, సాగర్, విశ్వాస్, రాజీవ్ సింగకు విక్రయిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. సదరు వ్యక్తుల నుంచి 40 గంజాయి మొక్కలు ఏఈవో, తహసీల్దార్ సమక్షంలో ధ్వంసం చేశామని, రూ. 5.20 లక్షల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసినట్లు సీఐ కృష్ణ తెలిపారు.

బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రోగ్రాం అధికారులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

వేములవాడ, (బోయినపల్లి) 2 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ వైద్యుడు సంపత్, అనిత, రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, అవుట్ పేషంట్ విభాగం, ల్యాబ్‌ను పరిశీలించామన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు వందశాతం పురోగతి సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం దవాఖానను తనిఖీ చేశారు. వైద్యులు కార్తీక్, సూపర్‌వైజర్ శశికుమార్, హేమలత, రాజ్‌కుమార్, మహేశ్వరి, కిరణ్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

నంది పురస్కార గ్రహీత నీలకంఠంను సన్మాణిస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 12: మండలంలోని నర్మాలకు చెందిన గుండెల్లి నీలకంఠం నంది పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి ఆత్మీయ సన్మానం చేసి, అభినందించారు. విజయవాడ తెలుగు వెలుగు సాహిత్య అకాడమీ బృందం వారు రచయిత నీలకంఠానికి నంది పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు రత్నాకర్, రాజు ఉన్నారు.

రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

కృష్ణారెడ్డి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 12: జిల్లా రెడ్డి సంఘం ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎగుమామిడి కృష్ణారెడ్డి (తంగళ్లపల్లి) ఎన్నికయ్యారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు వేసిరెడ్డి రాంరెడ్డి, సిరిసిల్ల పాక్స్ వైస్‌చైర్మన్ వెంకటరమణారెడ్డి, తంగళ్లపల్లి మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణరెడ్డి, తంగళ్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి పలువురు రెడ్డి సంఘం సభ్యులు కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

అడ్వొకేట్ పేరుతో మోసం చేసిన వ్యక్తిపై కేసు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 12: అడ్వొకేట్ అంటూ అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఏనుగు ఫణిందర్ జల్సాలు, ఆన్‌లైన్ గేమింగ్, సంపాదనకు మించిన ఖర్చులు చేస్తూ వీటి కోసం ప్రజలను మోసం చేస్తూ డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో అడ్వొకేట్ల దగ్గరకు వచ్చి బాధితులను పరిచయం చేసుకుని నమ్మించి వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణం జేపీ నగర్‌కు చెందిన మచ్చ నారాయణ వృద్ధాప్యాన్ని ఆసరాగా తీసుకుని మరికొంత మందితో కలసి అతడి కొడుకుతో ఖాళీ బాండ్ పేపర్‌పై సంతకాలు తీసుకుని, బాధితుడు ఇల్లు అమ్మినట్లుగా రాసి ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని, అడిగితే అతడిని చంపేస్తానని భయపెట్టాడని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాధితుల నుంచి రూ.16,35 000 వేలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని సీఐ వివరించారు.

ఘనంగా సంత్ రవిదాస్ జయంతి

వేములవాడ, ఫిబ్రవరి 12 : వేములవాడ పట్టణంలో సంత్‌రవిదాస్ 648వ జయంతి వేడుకలను మోచీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోచీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని, మనుషులంతా ఒక్కటేనన్న సమానత్వ సందేశాన్ని 14వ శతాబ్దంలోనే ఇచ్చిన సంత్ రవిదాస్ గొప్ప మహానుబావుడని కొనియాడారు. గురు రవిదాస్ ఆధ్యాత్మిక మార్గంలో అందరూ ముందుకు నడవవాలని సూచించారు. అనంతరం పురవీధుల గుండా బైకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండెపు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావల్ల భిక్షపతి, వేములవాడ పట్టణ ఉపాధ్యక్షుడు బాలయ్య, కార్యదర్శి లక్ష్మీరాజం, కోశాధికారి కావల్ల మహేశ్, శ్రీనివాస్, మోచి సంఘం సభ్యులు ఉన్నారు.

బిల్లులు చెల్లించాకే ఎన్నికలు నిర్వహించాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 : సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యను వ్యాపారంగా మార్చిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని ఆరోపించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి టికెట్ ఇవ్వకుండా సూటుకేసుతో వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చిందని ఆరోపించారు. డబ్బు రాజకీయం బంద్ కావాలంటే నిజమైన కార్యకర్తలకు టికెట్ ఇవ్వాలన్నారు. మాజీ సర్పంచ్‌లు అందరి సహకారంతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులున్నారు.

ఘనంగా గోవిందరాజుల స్వామి కల్యాణం

ఆలయ సన్నిధిలో చల్మెడ లక్ష్మీ నరసింహరావు

చందుర్తి, ఫిబ్రవరి 12 : సనుగుల గ్రామంలోని శ్రీదేవి-భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేశ్, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
VEHICLE FOR SALE
★Maruthi Swift VXI BSVI-2023, Model: Veh No: TS23 G1114, Contact: INDUSIND Bank. Cell: 99593 45748. NTK-0000
CHANGE OF NAME
★Aeguri Bhagya Laxmi, W/o. Ramesh, D/o. Yellaiah (Old Name) H.No. 8-2-25, Bhavaninagar, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist. have my Name was changed to ANUGULA LAHARI W/o. RAMESH (New Name) N